# హేమంతపు ఉదయం

వేకువ ఝామునలో గుడిలో
మేల్కొలుపు గీతాలు
దోసిట్లో నింపుకోమంటూ
పారిజాతాల పిలుపులు
ఒక పక్క
ధనుర్మాసపు తొలిపొద్దు
ఆవిష్కరించే అందమైన చిత్రాలు
మరోపక్క
మాయచేసే మంచుతెరల మధ్య
చలిమంటల వెచ్చదనాలు
ముచ్చటగా ముగ్గులతో
నవ్వే ముంగిళ్ళు
మనసునిండుగా
హరిదాసు దీవెనలు
ఎంత పొద్దెక్కినా
సూరీడు విడవని బాణాలెన్నో
మా ఊరిలో.
చలిగిలిగింత కి ఇంకా
విచ్చుకోని వర్ణాలెన్నో
మా తోటలో.

-- రాధిక